మోర్తాడ్ నుంచి దీక్షాదివస్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమ్మర్‌పల్లి నుంచి ..

భీమ్‌గల్ నుంచి ..

కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

చందూర్, మోస్రా మండల కేంద్రాల్లో దీక్షా దివస్ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోరాడి స్వరాష్ట్రాన్ని తెచ్చిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ మాధవరెడ్డి , చందూర్, మోస్రా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
-చందూర్, మోస్రా29

'దీక్షా దివస్'కు తరలిన గులాబీ సైన్యం

మోర్తాడ్/ భీమ్‌గల్/ నవీపేట/ ఆర్మూర్‌టౌన్/ మాక్లూర్, నవంబర్ 29: జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దీక్షాదివస్ కార్యక్రమానికి కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాల నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా, రేగుంట దేవేందర్, మాజీ జడ్పీటీసీ బద్దంరవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. జై కేసీఆర్, జై ప్రశాంతన్న అంటూ నినాదాలని చ్చారు. భీమ్‌గల్ మండలం నుంచి 300 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పార్టీ నాయకులు నర్సయ్య, షఫీ, శర్మానాయక్, మోయీజ్, కవిత, గంగా ధర్, ముత్తెన్న, శ్రీనివాస్, బాలభగత్, నర్సయ్య, సతీశ్ గౌడ్, ప్రసాద్, లింబాద్రి, రజాక్, ముత్తెన్న, షమీం పాల్గొ న్నారు. నవీపేటలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి, మాజీ ఎంపీపీ సూరిబాబు, నాయకులు కరిపె మల్లేశ్, అర్షద్, జావీద్, పోశెట్టి, జనార్దన్, పోశెట్టి పాల్గొ న్నారు. ఆర్మూర్ పట్టణ, మండల నాయకులు జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. పార్టీ సీనియర్ నాయకుడు పోల సుధాకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో ఆర్మూర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. దీక్షా దివస్ కార్యక్రమానికి మాక్లూర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

కామారెడ్డికి తరలిన బీఆర్ఎస్ నాయకులు..

రుద్రూర్, నవంబర్ 29 : కామారెడ్డి జిల్లాకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్‌కు రుద్రూర్ మండల బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ వెళ్లారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి మధు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆర్మూర్ బీఆర్ఎస్ నాయకులు

రెంజల్ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

నినాదాలు చేస్తున్న బోధన్ బీఆర్ఎస్ నాయకులు

నవీపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తూ..

కామారెడ్డి జిల్లా కేంద్రానికి తరలివెళ్తున్న రుద్రూర్ మండల బీఆర్ఎస్ నాయకులు

పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

ధర్పల్లి/ ఇందల్వాయి/కంఠేశ్వర్, నవంబర్ 29: ధర్పల్లి మండల కేంద్రంతోపాటు ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ధర్పల్లిలో రూ. 8కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం స్థానిక పాత గురడిరెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించిన సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ధర్పల్లిలో రూ.కోటితో సెంట్రల్ లైటింగ్, ఫౌంటేన్ ఏర్పాటు చేస్తామన్నారు.సభ అనంతరం మండలంలోని 80 స్వయం సహాయక సంఘాలకు రూ.3.50 కోట్ల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఇందల్వాయి మండలం నల్లవెల్లిలో రూ.22 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అధికారులతో జిల్లా ప్రగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డీఎఫ్‌వో వికాస్‌మీనా తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో రోడ్డు విస్తరణ నిర్మాణ పనుల శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సంక్షిప్తంగా..

- **ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ :** సుభాష్‌నగర్, నవంబర్ 29 : జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయంలో శుక్రవారం నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారి అడ్వకేట్ ఎంఎస్ శ్రీహరి ఆచార్య ప్రకటిం చారు. అధ్యక్షులు – 1 (2) ఉపాధ్యక్షులు– 2(5) కార్యదర్శి – 1(2), సంయుక్త కార్యదర్శి –2 (3), కోశాధికారి –1 (2), ఈసీ సభ్యులు – 12(22) మంది నామినేషన్ వేశారని, డిసెంబర్ 8న ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం 4గంటల అనంతరం ఓట్ల లెక్కింపు తదనంతరం ఫలితాలు ప్రకటించనున్నట్లు వివరించారు.
- **మాలల సింహగర్జనను విజయవంతం చేయండి-** డిచ్‌పల్లి , నవంబర్ 29 : డిసెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు నిజామా బాద్ డివిజన్ అధ్యక్షుడు తలారి సాయన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నీరడి పద్మా రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో మాలల సింహగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి పోతే ప్రభాకర్, న్యాస రాజేశ్వర్, ప్రమోద్, భాస్కర్, కాంతారావు, పవన్, చంద్రకాంత్ పాల్గొన్నారు.
- **అంత్యక్రియల్లో పాల్గొన్న సీపీఎం నాయకులు-** చందూర్, మోస్రా, నవం బర్ 29: చందూర్ మండల కేంద్రానికి చెందిన సీపీఎం నాయకుడు కొరండ్ల సాయిబాబా అనారోగ్యంతో గురువారం మృతిచెందగా..శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు, ఏరియా కార్యదర్శి నన్నేసాబ్‌తోపాటు పలువురునాయకులు అంత్యక్రి యల్లో పాల్గొని, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
- **ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ -** ఇందల్వాయి, నవంబర్ 29 : మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయ ప్రహరీ నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సుధా కర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత రామాలయ ప్రహరీ నిర్మాణానికి సొంత డబ్బులు రూ.5లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి సూచన మేరకు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో విండో చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు జితేందర్, డైరెక్టర్లు మల్లా రెడ్డి, నామాల గంగాధర్, ముత్తెన్న, వీడీసీ సభ్యులు జనార్దన్, నవీన్‌గౌడ్, బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పాశం కుమార్, గంగారాం, ప్రసాద్, రఘుపతి, దేవేందర్, నర్సింగ్, రజినీకాంత్, మాజీ చైర్మన్ మొచ్చె గోపాల్, రామా లయ ప్రధానార్చకులు రాజగోపాలచారి, దీపక్ తదితరులు పాల్గొన్నారు.
- **బాల వివాహ ముక్త భారత్ పై అవగాహన:** పోతంగల్, నవంబర్ 29 : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇంచార్జ్ సీడిపిఓ రాధిక పేర్కొన్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళా సాధికారత కేంద్రం, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల వివాహ్ ముక్త భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.
- **'దొడ్డిదారిలో బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి యత్నం'-** ఖలీల్‌వాడి, నవంబర్ 29 : రాష్ట్రంలో మళ్లీ బ్యాక్‌లాగ్ ఉద్యోగులను భర్తీ చేసే ప్రయత్నాలు జరు గుతున్నాయని నిరుద్యోగ రక్షణ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ అన్నారు. రెండు నెలల క్రితం ప్రభుత్వం దృష్టికి ఈ సమాచారాన్ని తీసుకెళ్లగా నామమాత్రంగా నిలిపివేసి మళ్లీ అడ్డదారిలో భర్తీకి సన్నాహాలు చేస్తున్నదని ఆరోపించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్ల బ్‌లో విలేకరులతో మాట్లాడారు. నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే కనీస అర్హత లేని వారికి శాశ్వత ఉద్యోగాలు దక్కడం జెన్‌కో చర్చనీయాంశంగా మారిందన్నారు. జిల్లాలో వివిధ శాఖల్లో దొడ్డి దారిన చేపట్టే నియామకా లను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

కంఠేశ్వర్, నవంబర్ 29 : రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు జిల్లా కేంద్రం లోని గూపన్‌పల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎం. శీర్షిక (ఏడో తరగతి) ఎంపి కైనట్లు ఖేలో ఇండియా ఆర్చరీ కోచ్ మురళి శుక్రవారం తెలిపారు. దోమ కొండ కోటలో ఈ నెల 28న నిర్వహించిన ఆర్చరీ పోటీల్లో ప్రతిభ కనబ ర్చినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో డిసెంబర్ ఒకటిన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థినిని హెచ్ఎం శకుం తల దేవి, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి బీచ్‌బాల్ పోటీలకు కలిగోట్ విద్యార్థిని

జక్రాన్‌పల్లి, నవంబర్ 29 : రాష్ట్రస్థాయి అండర్–18 బీచ్‌బాల్ పోటీలకు మండలంలోని కలిగోట్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని పూజిత ఎంపి కైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు యాదగిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 నుంచి డిసెంబర్ 2 వరకు మంచిర్యాల్‌లో నిర్వహిం చనున్న రాష్ట్రస్థాయి అండర్–17 బీచ్ బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొ న్నారు. పూజితను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సువర్ణ, హెచ్ఎం పురుషోత్తమచారి, వీడీసీ సభ్యులు అభినందించారు.

కళాశాలలో కుప్పకూలిన లెక్చరర్..

- **గుండెపోటుతో మృతి**

గోవర్ధనగిరి (ఫైల్)

కోటగిరి(పోతంగల్)/ఖలీల్‌వాడి, నవంబర్ 29 : కోట గిరి మండలంలోని జూనియర్ కళాశాలలో ఓ లెక్చరర్ గుండెపోటుతో మృతిచెందాడు. జూనియర్ కళాశాలలో జువాలజీ లెక్చరర్ గోవర్ధనగిరి (49) విధులు నిర్వహి స్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో స్థానిక సిబ్బంది వెంటనే దవాఖానకు తరలించారు. పరీ క్షించిన వైద్యులు మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలి పారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు. గోవర్ధనగిరి మృతికి జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్, ప్రిన్సిపాల్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంధం బుద్ధిరాజ్, ప్రభుత్వ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి భాస్కర్, కోటగిరి అధ్యాపకులు సంతాపం ప్రకటించారు.

డబుల్ పుల్ అప్ బార్స్ ప్రారంభం

బోధన్ రూరల్, నవంబర్ 29: సాలూర మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల దేహదారుఢ్యం పెంపొందించడానికి ఏర్పాటు చేసిన డబుల్ పుల్ అప్ బార్స్‌ను ఎంఈవో రాజి మంజుష, సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ శుక్రవారం ప్రారంభించారు. వీటిని సుమరు రూ.25 వేలతో పాఠ శాల ఉపాధ్యాయులు నిర్మించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సాయిలు, పురాణ్ అజయ్‌కుమార్, అరున్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంఈవో రాజి మంజుష, సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్

బంగ్లాదేశ్‌లో ఆలయాలపై దాడులను నిరోధించాలి

ఇస్కాన్ ఆధ్వర్యంలో నిరసన

సుభాష్‌నగర్, నవంబర్ 29: బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలు, హిందూ ధర్మప్ర చారకుల మీద జరుగుతున్న దాడులు దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి వాటిని ప్రపం చమంత ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రతినిధి కాపర్తి గురుచరణం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద కంఠేశ్వర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపం చంలో 150కి పైగా దేశాల్లో ఇస్కాన్ ప్రేమ, ఆత్మీయత అనే అంశాల ఆధారంగా శ్రీకృష్ణ భక్తితత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రతినిధులను అరెస్ట్ చేయడం శోచనీయమని అన్నారు. కంఠేశ్వర్ ఇస్కాన్ కేంద్ర నిర్వాహకుడు రామానంద రాయ్ ప్రభుదాస్ మాట్లాడుతూ ఇస్కాన్ సంస్థ, ప్రచారకుల మీద జరుగుతున్న దాడు లను వెంటనే నిరోధించాలని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీ, హిందూవాహిని, బజరంగ్ దళ్, బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, దేవాలయాల పరిరక్షణ సమితి ప్రతినిధులు మాదాసు స్వామియాదవ్, వెంకటకృష్ణ, ధార్మిక రమేశ్, రఘుపతిగౌడ్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, నవంబర్29: పట్టణంలోని మినీ స్టేడియంలో శుక్రవారం 46వ తెలం గాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మహిళల హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్ పాస్ట్ నిర్వహించారు. అతిథులు క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. క్రీడాకారులను ఏసీపీ పరిచయం చేసుకొని పోటీలు ప్రారం భించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పవన్, జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గంగామో హన్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థి మృతి

సకాలంలో దవాఖానలో చూపించలేదని కుటుంబీకుల ఆగ్రహం
ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు

వినాయక్‌నగర్, నవంబర్ 29: నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందగా..స్కూల్ యాజమాన్యంపై తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు నాల్గోటౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలోని హాస్టల్‌లో ఉండి తొమ్మిదో తరగతి చదువుతున్న శివజశ్విత్ గురువారం తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి తనకు ఆరోగ్యం బాగోలేదని చెప్పాడు. శుక్రవారం ఉదయం పాఠశాల యాజమాన్యం అబ్బాయి తల్లిదండ్రులకు ఫోన్ చేసి 'మీ అబ్బాయి పరిస్థితి విషమంగా ఉంది' అని చెప్పింది. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు రాగా.. శివజశ్విత్ హాస్టల్ నుంచి కిందికి దిగుతూ స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంటనే దవాఖానకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయాడని తెలిపారు. తమ బాబుని సకాలంలో దవాఖానలో చూపించకుండా, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే చనిపోయాడని తల్లిదండ్రులు ఆరోపించారు. తమ బాబు మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ స్కూల్ యాజమాన్యం, సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తండ్రి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ వెల్లడించారు.

ఆహార భద్రత కమిటీల ఏర్పాటు

బాల్కొండ, నవంబర్ 29: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో ఆహార భద్రత కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ శుక్ర వారం తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయుడు, ఇద్దరు ఉపాధ్యాయులు, హాస్టల్‌లో ప్రధానోపాధ్యాయుడు సంబంధిత ప్రిన్సిపాల్, వార్డెన్ ఆహార భద్రత కమి టీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఆహారం కలుషితం కాకుండా నివారించటానికి ఆహార భద్రతా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ కమిటీ ప్రతిరోజూ భోజనం వండడానికి ముందు స్టోర్‌రూమ్, కిచెన్‌ను తనిఖీ చేయాలని, వంటగదిలోని శుభ్రత, నాణ్యతను పరిశీంచాలని పేర్కొన్నారు. భోజనం తయారు చేసిన తర్వాత ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు.

పేదలకు భూమి, ఇండ్లు ఇవ్వాలి

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బాల్కొండ, నవం బర్ 29: పేదలకు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలోని వన్నె ల్(బి) ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో 90 శాతంపై పేద, మధ్య తరగతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలు ఉన్నారని అన్నారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు నిశాంత్ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వంటచేసే వారు పరిశుభ్రత పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మోర్తాడ్, నవం బర్29: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు మధ్యాహ్న భోజ నాన్ని వండే ఏజెన్సీ నిర్వాహకులు పరిశు భ్రతను పాటించాలని ఎంపీడీవో రాజశ్రీని వాస్, ఎంఈవో ఆంధ్రయ్య సూచించారు. శుక్రవారం కమ్మర్‌పల్లి విద్యా వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. వంటపాత్రలను శుభ్రంగా ఉంచాలని, బియ్యంలో పురుగులు, చెత్తలేకుండా చూసుకోవాలని చెప్పారు. కూరగాయాలను వేడినీటిలో శుభ్రపరచాలని సూచించారు. కొత్త వంటపాత్రలు ఇప్పించాలని మధ్యాహ్నభోజన ఏజెన్సీ నిర్వహకులు అధికారులను కోరారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Together We Can

కెనరా బ్యాంక్
ఆలూర్ శాఖ, నిజామాబాద్ జిల్లా

డిమాండ్ నోటీస్ (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

దిగువ తెలిపిన రుణగ్రహీత 1) మెసర్స్ మంది నైట్‌ఫైవ్ కిచెన్ (రుణగ్రహీత), ప్రాతినిధ్యం వహించు దాని యజమాని శ్రీ గుజరాతి కుశల్ తండ్రి జి.సురేష్, నివాసం: ఇం.నెం.1-1-5/26/4, 1వ అంతస్తు, మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా-503224 (ఫోన్-7278729999), 2) శ్రీ గుజరాతి కుశల్ తండ్రి సురేష్ (యజమాని), నివాసం: ఇం.నెం.1-1-5/26/4, 1వ అంతస్తు, మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా-503224 (ఫోన్-9703309595), 3) శ్రీ గుజరాతి సురేష్ C/o జి.గంగారాం (హామీదారు మరియు తనఖాదారు), నివాసం: ఇం.నెం.1-1-5/26/4, మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా-503224 (ఫోన్-9949409595) వారు బ్యాంక్ నుండి పొందిన రుణ సదుపాయాల అసలు మొత్తం మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు సదరు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA) గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు జారీచేయబడినవి, కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ బహిరంగ నోటీసు రూపంలో వారికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర.సం	మరణించిన రుణగ్రహీత రుణగ్రహీత/హామీదారు పేరు	ఆస్తుల వివరాలు/ఎన్‌ఫోర్స్‌చేయబడు సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	నోటీసు తేది	NPA తేది	బకాయి మొత్తం (నోటీస్ తేదినాటికి)
1.	రుణగ్రహీత 1) మెసర్స్ మంది నైట్‌ఫైవ్ కిచెన్ (రుణగ్రహీత), ప్రాతినిధ్యం వహించు దాని యజమాని శ్రీ గుజరాతి కుశల్ తండ్రి జి.సురేష్, నివాసం: ఇం.నెం.1-1-5/26/4, 1వ అంతస్తు, మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా-503224 (ఫోన్-7278729999), 2) శ్రీ గుజరాతి కుశల్ తండ్రి సురేష్ (యజమాని), నివాసం: ఇం.నెం.1-1-5/26/4, 1వ అంతస్తు, మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా-503224 (ఫోన్-9703309595), 3) శ్రీ గుజరాతి సురేష్ C/o జి.గంగారాం (హామీదారు మరియు తనఖాదారు), నివాసం: ఇం.నెం.1-1-5/26/4, మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా-503224 (ఫోన్-9949409595) **లోన్ అకౌంట్ నెం.125001117457**	**1) యజమాని:** శ్రీ గుజరాతి సురేష్ తండ్రి జి.గంగారాం. పెర్కిట్ గ్రామం, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా, పెర్కిట్ గ్రామం యొక్క గ్రామ పంచాయతీ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఆర్మూర్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ వద్ద గల, 336.66 చ.గజాలు విస్తీర్ణం, సర్వే నెం.453/1, 453/3 మరియు 482/7లో, LP No.19/96 ప్రకారం, ప్లాట్ నెం.59లో నిర్మించబడిన, మున్సిపల్ ఇం.నెం.(1-24/1/5 నుండి 1-24/1/12)కలిగిన, ఖాళీ ప్రదేశంతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ (జి+1) అంతస్తుల భవనం, సరిహద్దులు: తూర్పు: షాపులు మరియు జి.సురేష్ మరియు పొరుగువారి ఖాళీ ప్రదేశం, పడమర: 25'-0'' వెడల్పు రోడ్, ఉత్తరం: గుజరాతి రమేష్, జి.శ్రీనివాస్, జి.సురేష్ ఇల్లు మరియు ఎల్లుల రామ్ కిషన్ ప్లాట్, దక్షిణం: గుజరాతి సురేష్ ఇల్లు. **2) యజమాని:** శ్రీ గుజరాతి సురేష్ తండ్రి జి.గంగారాం. పెర్కిట్ గ్రామం, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా, పెర్కిట్ గ్రామం యొక్క గ్రామ పంచాయతీ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఆర్మూర్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ వద్ద గల, మొత్తం బిల్టప్ ఏరియా 3535.00 చ.అ., 1వ అంతస్తు 900.00 చ.అ. మరియు 2వ అంతస్తు ఏరియా 610.00 చ.అ., గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 2025.00 చ.అ., ప్లాట్ నెం.58చే కవర్ చేయబడిన బిల్టప్ ఏరియా, 200.00 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.58 సైట్ విస్తీర్ణం, సర్వే నెం.453/1, 453/3 మరియు 482/7లో, LP No.19/96 ప్రకారం, ప్లాట్ నెం.58లో